నన్నయ భట్టు
[పద్యకావ్యము]

రచన: శ్రీ చిలుకూరి రామభద్ర శాస్త్రిగారు, శ్రీ వీరేశలింగ ఆస్థికోన్నతి పాఠశాల ఆంధ్రోపాధ్యాయులు, రాజమహేంద్రవరము.

ప్రాప్తిస్థానం: వెంకటరామా అండ్ కో అన్ని ప్రాంచీలలోనూ అమ్మబడును. వెల: రు. 1-4-0

ఈ కావ్యములోని యితివృత్తము నన్నయగారి కథ. నిజమునకు ఆయననుగూర్చి తెలిసినది బహు స్వల్పము. అందువలననే శ్రీ శాస్త్రిగారు వేములవాడ భీమకవినిగూర్చి వున్న పుక్కిటి పురాణములను నన్నయ కథలో రెండు మూడాశ్వాసములూ కథలతోనే నడిపిరి. ఈ అన్నికలగాపులగములతోనూ ఈ కావ్యము ఒక కాంపోజిషన్ వలె నున్నది. అదియునుగాక భావముల నేరుకొనుటలో గూడ నీ కవి అంతటి శ్రద్ధ వహించినట్లు కన్పడదు. భూలోకమును పొగబండితో పోల్చి ఒకచోట నన్నయ భార్య చేత పల్కించినారు. నన్నయ కాలము నాటికి పొగబండ్లు దేశములో లేవు; ఆ కారణము చేత అట్టి ఉపమానములను తెచ్చుట వలన రసమునకు భంగకమేగాని వ్యంజకము గాదు.

ఇటి దోషములు కొన్ని యున్ననూ, వీరు నన్నయ జీవితమునుగూర్చి ఒక గ్రంథమును వ్రాయ బూనుట సంతోషింగ దగిన విషయము.

* * *

సుభద్రా కళ్యాణము

రచన: తాళ్లపాక తిమ్మక్క. ప్రచురణ: శ్రీ వంకటేశ్వర ఓరియెంటల్ సీరీస్, తిరుపతి - వెల: 0-12-0.

సుభద్రా కళ్యాణమను ఈ పాటను, లేక గేయ కావ్యమును తాళ్లపాక తిమ్మక్క వ్రాసినది. ఈమె పదరచనా చక్రవర్తి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని పెద్ద భార్య. ఈ పుస్తకమును పరిష్కరించిన శ్రీ కీ॥ శే॥ శ్రీ వేటూరు ప్రభాకర శాస్త్రిగారు ఇందులోని గేయరచన ద్విపద మంజరీ వికారమని పీఠికలో అన్నారు. కావచ్చును.

శ్రీ ప్రభాకర శాస్త్రిగారు పీఠికలో ఇంకను ఇట్లు వ్రాసిరి: "ఈ పాటలోని పలుకుబట్లు కొన్ని కొన్ని చేమకూర వంకటకవి విజయ విలాసమున జీరివి. ఈ గ్రంథకర్తి అతనికిన్నూ కేంద్ర మందు వర్ణిల్లినది గాన దీని లోని పలుకుబట్లే చేమకూర కవి అనుకరించె నవవలెను' అన్నారు. ఒక్క చేమకూర కవియేకాదు, తంజావూరు కవులలో ముఖ్యంగా స్త్రీలు ఎక్కువగా నీమెనను కరించినట్లు గూడ కన్పించును.

"...సుభద్రను అతిథతోడ్కొంను విజయుని పాన్పున వేడ్కతోనుంచె తిలుపులు మూసికొని తిరుణేయ తెంచె తిలపోకు మనములో తాళంగ నేక యేమివస్తువులైన నియవచ్చునాని ప్రాణేశునిచ్చి మరిబ్రతుకంగరాదు."

సుభద్రను అర్జునునితో పాండుకు గడలోనికి పంపిన అనంతరము ద్రౌపది అన్నట్లున్న భాగము ముద్దుపళని రాధికా స్వాంతనమునకు దారితీసినదేమో అనిపించుచున్నది.

తిమ్మక్క ద్విపదను నడిపిన పద్ధతి సాళ్లుకి సోమనాథుని, రంగనాథ రామాయణ కారునీ, దలపించుచున్నది. మరి కవితా రసమును పుక్కిలింతలకు తెచ్చును. అసలు తెలుగులో పూర్వము కవిత్వము వ్రాసిన స్త్రీలను వ్రేళ్లమీద లెక్కపెట్టవచ్చును. అట్లు లెక్కపెట్టవలసిన వారిల్లో ఈమెకు మొదటి వేలు మడవవలెను.

* * *

బాపూ—నా తల్లి

రచన: కుమారి మనూగాంధీ రచనలకు శ్రీ నండూరి వంకటకృష్ణమాచార్యులు గారి అనువాదం.

ప్రచురణ: సర్వోదయ సాహిత్యమందిర్ హుసేనీ ఆలం గోడ్డు, హైద్రాబాదు (వెస్ట్) వెల రు 0-12-0.

కుమారి మనూగాంధీ, మహాత్మా గాంధీని గురించి వ్రాసిన వ్యాసములకు అనువాదం. మనూగాంధీ 1946 వ సంవత్సరం చివరినుండి మహాత్ముని సమీక్షణలో నే వుంటూ ఆయన జీవితవిధానాలను చక్కగా అవగతం చేసుకున్నది. నౌఖాళీ యాత్ర ఆరంభం చేసుకుని తుది ఘడియల వరకూ గల మహాత్ముని జీవితంలోని అనేక మహత్తర విషయాలు ఈ గ్రంథంలో పొందుపరచబడినవి. పరశ్శతమైన వాతుకభాషలో అనువాదం హాయిగా వుంది.

భ్రమ
(నాటకము)

రచయిత: ఉపద్రష్ట వంకట సీతారామయ్యగారు. ప్రచురణ కర్తలు: తెలుగు ఎమెచ్యూర్ డ్రామాటిక్ ఎకాడెమీ, న్యూఢిల్లీ. ప్రాప్తిస్థానం: ఉ. సం. సీతారామయ్యగారు, 50, హిల్‌టాక్ స్క్వేర్, న్యూఢిల్లీ. వెల: రు. 1-8-0

ప్రవాసంలో వున్నవారు స్వదేశీయు డెవనైనా రాగానే మొదట పెట్టెసెక్కించు కోవటం, వారిలో తనువాతి మానవ దౌర్బల్యాలేమైనా వున్నట్లు తోచగానే అసహ్యించుకోవటం, జన్మదేశాన్ని గురించి తీయని కలలు కంటూ, వున్న దేశంలో ప్రజలతో సంబంధం లేకుండా సేహగా బ్రతకటం యీ నాటకంలో బాగా చిత్రితమైంది.

శ్రీ సమర్థ రామదాస బోధలు

రచన: స్వామి కేశవతీర్థ, ప్రచురణ: శ్రీ రామతీర్థ సేవాశ్రమం పిడుగురాల (పి. ఒ.) గుంటూరు జిల్లా; వల 0-12-0.

కేశవజీకి కులుకురువైన సమర్థ రామదాస స్వామివారి, జీవితము బోధనలు సంక్షిప్తముగా నీయబడిన గ్రంథం.

కాంగ్రెస్ డెమాక్రాటిక్ ఫ్రంట్

ప్రచురణ: కాంగ్రెసు డెమాక్రాటిక్ ఫ్రంట్ మద్రాసు కేంద్ర కార్యాలయం, 180, జానీజాన్‌ఖాన్ బహదూర్ వీధి- వెల 0-2-0.

ప్రజాస్వామ్య పక్ష 'నిర్మాణావశ్యకత వగైరా విషయాలను వివరించుచున్న పార్టీ కరపత్రం.

మోటార్ ట్రాన్స్‌పోర్టు
(మాసపత్రిక)

సంపాదకులు: ముక్తేవి శ్రీ రంగాచార్యులుగారు.

ప్రచురణ: మోటార్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసు, 22/78 ప్రకాశంగోడ్డు విజయవాడ వెల 0-4-0.

మోటారు రవాణాకు సంబంధించిన సమస్యలను చర్చించుటానికిగాను నెలకొల్పబడిన ఈ పత్రిక ప్రథమ సంచిక మా కార్యాలయానికి చేరింది. ముద్రణ వగైరా అందంగా వున్నయ్. మనకు, ప్రత్యేక ప్రత్యేక సమస్యలను తీసుకుని పనిచేస్తున్న పత్రికలు విశేషంగా లేవు. అలాంటి ఉద్యమానికి ఈపత్రిక దారి తీయగలదనీ, విజయం పొందగలదనీ ఆశించుకున్నాం.

నీటి బుడగలు

చాలు అనుమానంగా వుంది." శోభనాద్రి వున్నట్టి కెందుకూ?"

అన్నాడు.

"అదగాదోయ్—అసలు యింతకీ, ఆ లైబ్రరీ యెక్కడ కట్టా లంటారో అదు గూ..." అని బాపయ్యతాత కదలించేడు.

ఆ వూరు రెండు భాగాలుగా వుంది. అవి వుత్తరపుపక్కా, దక్షిణపుపక్కా! యీ రెంటి మధ్యా వొక చెరువుంది.

"యేమయ్యా చెప్పండిమరి."

"మా యేపున అంకాలమ్మ చెట్టుదగ్గిరైతే బాగుంటుంది." అని వుత్తరపుపక్క మనిషి అన్నాడు.

"అక్కడెందుకూ పనిలేక? మారాము లారి గుడిదగ్గిరైతే శేషుగ్గా వుంటంది" అని దక్షిణపు పక్కమనిషి అన్నాడు.

"వుహూ. అట్టాగాదు. మధ్యిలో యీ చెరువుకట్టమీద యేద్దాం" అని తాత సలహా యిచ్చేడు.

"యెందుకేం? పనిలేకనా? చదువుకున్నా శ్శంతా మా పక్కనే వుండారు."

"యేం మా పక్కని లేరూ?"

"మీ పక్క నాయెవురయ్యా అసదవట్లూ?"

"ఎవురేంటి? నూరయ్యగారి కోటి... సుబ్బయ్యగారి సత్తెం...యింకా..."

"అంతేగా? యింకా యెవరూ? మా పక్కని చూడు ఎంతమంది వుండారో."

"అయితే చదువుకున్నాళ్లకి లైబ్రరీ యెందుకూ?"

"అదంతే. చదువుకోనాళ్లకేనా కావాల్సింది?"

"అంతేమరి. తిండి, లేనాడిగాని తిండి యిద్దరూ కలబడ్డారు. తాతా, శోభనాద్రి పట్ట బలంతాన ఆపేగు.

"వుహూ. యిక నేను వూరుకోను"

"వొరి. వుండిరా."

"నేను వూరుకోనంటే! యిదుగో మీతో సాక్ష్యం! నన్ను చెప్పుకట్టి కొడతానన్నాడు. నేను కోర్టులో దావాయేస్తా!! యేస్తానంటే యేస్తా!! యీడి దవానానికి యీడు నన్ను చెప్పుతోగొట్టేమాత్రివాడా? హుఁ. మీరే సాక్ష్యం!!"

"యేదో అయ్యిందిగా. యిక వూరుకోరా!"

"నేనా? హు. ఆరు నూరైనా, నూరు ఆరైనా యీడి అంతు కనుక్కొందే వదులనూ? హుఁ. నన్ను పట్టుకొని పదిమందిలోనూ చెప్పుతో గొడతానంటాడూ!? మీరే సాక్ష్యం!! యీణ్ణి నిలువునా అమ్మితే నా పెంటబోను ఖరీదు చెయ్యడు—హుఁ—యీడా నన్ను కొట్టేది? మదం! యెంత మదం!!!"

"యిదుగో. చిన్నాణ్ణో పెద్దాణ్ణో చెప్పాను. నాబాట యిను. యింతటితో బోనియ్యి."

"ఆణ్ణా? యింతటితోనా? హుఁ. ఆణ్ణి దుంపనాశనం కెయ్యనూ? ముప్పయిఆరు కోర్టులాతిప్పి ముదనష్టం కెయ్యనూ. చూడు."

"వొరి చేసుకోరా. నీసుడ్డి బెదిరింపులు నా దగ్గిరా?"

"అంతేలే. అంతేలే. ఆను!"

ఇక లైబ్రరీ సంగతి యెత్తటం మంచిదనాని శోభనాద్రి కిక్కురుమనకుండా వూరుకొన్నాడు.

తర్వాత కాంక్రీటుపలూ, గాంక్రీటుపలూ కేకలూ, బొబ్బలూ, బూతులూ మొదలగు వాటి మధ్య "అసలు తప్పు యెవరిది? అని సిద్ధాంత రాద్ధాంతచర్చ జరిపేరు. కొని ప్రతి వారూ రెండో వారిదే తప్పని వాదించేరు. కొని, చివరికి యెవరో

"అసలీ లైబ్రరీ సంగతి యెత్తటమే తప్పు! అన్నారు. ఆ తర్వాత అంతా పెద్దగా అరుచుకొంటూ యిళ్లకి బైలు దేరేరు. ఈ గోలకి కుక్కలు బెదిరి బ్రతి అందుకొన్నాయి.

ఆఖరికి మిగిలిన బాపయ్య తాత "హుఁ మన కంటే గొడ్లు నయం!" అంటూ, కర్రపోటేసుకొంటూ యింటి ముఖం పట్టేడు.

నెన్నెల మెరస్తోనే వుంది!

స్వయం సాయుధదళాలకు, ఇంటివల, సర్వ సేనానిగానియమించబడిన నిల్స్ స్వెర్‌లండ్. ఈయనకు పెద్దపెట్టున పకపకనవ్వే అలవాటు. అందుచేత ఈయన్ను "ఉఱుం" అని పిలుస్తారు.

పసిఫిక్ సముద్రగర్భంలో వెయ్యిమైళ్ల పర్వతశ్రేణి

పసిఫిక్ సముద్రగర్భంలో, వెయ్యిమైళ్ల పొడవున ఒక పెద్ద పర్వతశ్రేణి దాగి ఉన్నట్టు ఇటీవల అమెరికన్ శాస్త్రజ్ఞులు కనుక్కొన్నారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులూ, అమెరికా నౌకాశాఖవారూ సంయుక్తంగా జరిపిన పరిశోధన వల్ల యీ పర్వతశ్రేణి విషయం వెలుగులోకి వచ్చింది. ఈ పర్వతాలు నీటిమట్టానికి చాలా లోతున ఉన్నయ్.

ఇవి హవాయ్ ద్వీపాలకూ, వేక్ ద్వీపానికీ మధ్య 50 మైళ్ల వెడల్పున ఆక్రమించి ఉన్నయ్. ఈ పర్వతాల ఎత్తు నీటి అడుగు మట్టంనుంచి సుమారు 6000 అడుగులు. తరంగాలదెబ్బకు శిథిలమైపోయినట్టు పర్వతాల పై భాగం యావత్తూ బల్లపరుపుగా వుంది. ఈ పర్వతాగ్రాలమీదినుంచి పరిశోధకులు పైకి తీసిన పగడపుచూరను బట్టి చూస్తే ఒకప్పుడు యీ పర్వతాగ్రాలు సముద్రపు నీటిమట్టానికి చాలా తక్కువ లోతులో ఉండి ఉండాలని తోస్తుంది. సాధారణంగా జలజంతువుల అస్థికలతో ఈ పగడపుమాల యేర్పడుటం నీటిమట్టానికి 100 అడుగులకు మించని లోతునపే జరుగుతూ ఉంటుంది. ఈ ప్రాంతపు సముద్రపు అట్టడుగు భాగంలో ఇటీవల చాలా తీవ్రమైన అగ్నిపర్వత విజృంభణలు జరిగి వుండాలని, తాము నీటి అడుగు భాగంనుంచి త్రివ్వి ఎత్తిన బూడిదనుబట్టి, ఈ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఈ పర్వతాగ్రాలమీద కొన్ని ప్రాంతాలలో 4 అంగుళాల మందాన స్వచ్ఛమైన మాంగనీసు లభించుతోంది. ఒకచోట 20 మైళ్ల పొడవునా, 10 మైళ్ల వెడల్పునా ఒక పెద్ద మాంగనీసు మైదానం ఏకఖండంగా ఉంది. ఈ మొత్తం లోహం దాదాపు 120,000,000 టన్నులవరకూ ఉంటుంది. ఈ మాంగనీస్ యావత్తూ పూర్వ మెప్పుడో, చరిత్రకందని దినాల్లో జీవించిన పెద్దపెద్ద తిమింగిలాల దంతాలూ, గూబయేముకలూ మొదలైన వాటివల్లనూ, అగ్నిపర్వతాల వల్లనూ ఏర్పడినవి ఉండాలి.

ఈ పరిశోధనలలో శబ్దగ్రాహక యంత్రాల సహాయంతో మరికొన్ని క్రొత్తవిషయాలు కూడా తెలుసుకొన్నారు. సముద్రం అట్టడుగున యింకా అరు నీటిపారలు ఉన్నట్టూ, ప్రతినీటిపారలోనూ ఉష్ణప్రవేశాలు ఉన్నట్టూ తెలుసుకోగలిగారు.

వస్తుగుణ ప్రకాశిక

గ్రంథకర్త: భిషగ్వర వీటూరి వాసుదేవశాస్త్రిగారు

రెండువందల రూపాయలు-320 క్రొత్తవిషయములు - గ్లేజ్ కాగితము - క్యాలికోబైండు

వెల రు 8/- పోస్టేజి రు 1/- రు 9/- ముందే పంపుడు. వీ. పీ. గా పంపము.

అద్దేపల్లి & కో., సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

నకలు వాటిని చూచి జాగ్రత్త

మీరు కొనే సుందు ట్రేడ్ మార్కు గమనించండి

అంబాళ్ "ఆఫీసర్స్" నస్యము

తులము డబ్బాలలో అన్నిచోట్ల దొరకును

శ్రీ అంబాళ్ & కో. మదరాసు.

హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషనునందు మా 168 నంబరు స్టాలుకు ఒకసారి దయచేసిరండి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(స్థాపితము 1911 దీనందు)

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధి రోడ్డు, ఫోర్టు, బొంబాయి 1.

అనుమతిపొందిన మూలధనము	రు 6.30.00.000	చెల్లించిన మూలధనము	రు 3.14.54.250
జారీచేసిన మూలధనము	రు 5.77.50.000	రిజర్వు నిధితరి నిలవలు	రు 3.94.68.633
చందాచేసిన మూలధనము	రు 5.76.66.125	30-6-50 నాటికి డిపాజిట్లు	రు 1.25.26.85.676

ఇండియాలోను, పాకిస్తాన్‌లోను, బర్మాలోను, బ్రాంచీలు, పే ఆఫీసులు ఉన్నవి.

మానేజింగ్ డైరెక్టరు: శ్రీ హెచ్. పి. కెప్టెన్, కే. పి.

డైరెక్టరు: దీనాషా డి. రోమర్. చేర్మన్. బాబూజీ డి. లాం. ధరంసీ మూర్‌రాజ్ ఖటావ్. హోర్‌ముస్జీ ఎఫ్ కమ్మిసరేట్. కూవర్జీ హోర్‌ముస్జీ బాబా. మన్‌మోహనదాస్ మాధవదాస్ అమర్సీ. మణెక్‌లాల్ ప్రేంచంద్. కర్‌సెట్‌జీ పి. వాడియా.

లండన్ ఏజెంట్లు:—మెసర్సు బార్‌క్లేస్ బ్యాంకు లిమిటెడ్. మిడ్లాండు బ్యాంకు లిమిటెడ్. పి సేవ్ సేవర్ బ్యాంక్ ఆఫ్ ది ఎటి ఆఫ్ న్యూయార్కు.

న్యూయార్కు ఏజెంట్లు:-ది గ్యారంటీ ట్రస్టుకో ఆఫ్ న్యూయార్క్ మరియు ది చేజ్ నేషనల్ బ్యాంకు ఆఫ్ ది ఎటి ఆఫ్ న్యూయార్కు.

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారం నిర్వహింపబడును. వివరములు దరఖాస్తుమీద తెలిపివేయబడును. దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:

ఆదోని, అలప్పి, అల్లెయి, అంబాసముద్రం, బెంగుళూరు, బల్లారి, బెజవాడ, భీమవరం, కొచికోడ్, కన్నూరు, చిదంబరం, చెన్నపట్టణము(మద్రాసు), కాకినాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, డోన్ (డోణ పట్టణం), ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుంటకల్, గుంటూరు కరూర్, కొటాయం, కొత్తూర్, కోవిల్‌పట్టి, కుంభకోణం, కర్నూలు, మద్రాసు, మదురై, మంగళూరు, మౌంట్‌రోడ్ (మద్రాసు), నడియాల, పొల్లాచ్చి, నరసరావుపేట, క్విలన్, రాజమండ్రి, రాజపాలయం (రామనాడ్ జిల్లా), సేలం, సాత్తూరు, శాదేవలిగాంరెడ్డి పట్టి, తంజావూరు, వేలి, తిరువల్లేలి టౌన్, తిరువల్లేలి జంక్షన్, తిరువూర్, తిరువారూర్, తిరుచిరాపల్లి, తిరువేంద్ర, ట్రిచూర్, టుటికోరిన్, ఉదుమలపేట, వెల్లూరు, విరుదునగర్, గుల్బర్గా, బెంగుళూరు కంటోన్మెంటు.

బ్యాంకుయొక్క నమ్మదగిన ఎగ్జిక్యూటరీ మరియు ట్రస్టీవ్యాపారమును జేయును.

Regd. No. C.D.L.511.

డి. డి. మలాం

గుడ్డలకు మరకకాదు. వెంటనే శుభ్రపరచును. చర్మం పగుళ్లు, కురుపులు, గజ్జి, తామర మొదలైన వాటికి ప్రశస్తమైన చికిత్స.

సోల్ ఏజంట్లు:

మహాత్మా & కంపెనీ

కోరాసంగో, కలకత్తా 7.

దివ్యిమ్యాటర్లు: రాజా మెడికల్ స్టోర్సు, విజయనగరం పేటి.



వారఫలాలు

ఫిబ్రవరి 11 వ తేదీ మొదలు 17వ తేదీ వరకు

శ్రీ రావినూతుల ఆంజనేయులు

గ్రహస్థితి

[illegible] పాయంతంవరకు బుధునితో [illegible] శుక్రాస్త కుజ-గురు-శుక్ర-రాహువు (మంత్రం). శని (కవ్య). చంద్రుడు [illegible] మేషు, వృషభ-మిథునాల్లో).

గ్రహరాశ్యంతర యోగములు

12 గురు-శుక్ర (యుతి) 16 కుజ-రాహు-శుక్ర-రాహు-కుజ-శుక్ర(యుతి). రవి-బుధ-[illegible]

మార్కెట్టు మార్పులు

పై గ్రహయోగములూ వేధా మార్కెట్టు పరిస్థితులను చికాకుగా యుంచకలవు. స్థైర్యలేమునకు దూరంగా యుండడం మంచిది.

వారాంతానికి వెండి-బంగారాల్లో కొంత అభివృద్ధి అగపడుతుంది. కొని కొని అమ్మడంకన్నా అమ్మి కొనడం శ్రేయస్కరమైనది. వాటాలలో దూరపువాయిదా అమ్మి హాయిగా కూర్చొనవచ్చు. నూనెలూ-వేరుశనగలూ-అవిశెలూ-ఆముదాలూ తేజీలో యుంటవి.

మీ రాశి ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

లాభంలో గ్రహబలం శాస్త్రరీత్యా మేలునే సూచిస్తుంది. కొని లగ్న వ్యయాధిపతుల యతి అలగ్నాధిపతి (శని)కి శత్రుస్థానంలో అభివృద్ధి నివ్వదు. వ్యాపార వృత్తుల్లో అభివృద్ధి అగపడినప్పటికీయుండి మాయం అవుతుంది. వ్యవహారాదుల్లో గతివారంలో కన్నా ప్రోత్సాహం కలుగుతుంది. కొంచెం ఆలస్యంగానైనా కోరుకునే మార్పులు జరుగుతవి. శుభసంతోష కార్యాల కేరులో ఖర్చులు హెచ్చుతవి. 13 పరిష్కారాలూ నూతన యత్నం లాభకరం. 12 శుభవార్త.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ లగ్నాధిపతికి కర్మాధిపతి సంబంధం రాజకీయ వ్యవహారాల్లో సంబంధం కలవారికి జాగ్రత్తను సూచిస్తుంది. ఆరోగ్యం గత వారంలోకన్నా మేలుగా యుండకలదు. పంచాలూ-పేకాటలూ మరచిపోండి. భూములూ, వాహనాలూ, కొనడం, అమ్మకం మొదలయిన కార్యాలల్లో లాభం కలుగుతుంది. 13 సాయంత్రం వరకూ శ్రమ, త్రిప్పటా యెక్కువ. కొని పట్టుదలతో యత్నకార్యాలు సాధించుకలుగుతారు. భార్యాబిడ్డల ఆరోగ్యం తృప్తికరంగా యుండదు. 15 ఆప్త సందర్శనం శుభవార్త.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఇంతవరకూ మీకు మంచికాలమే. మీ ప్రాణాన్నుండి క్రిందకులూ వలెనవారిసుండి దూరంగా యుండకలుగుతున్నారు. కొని ఇకముందు సంఘ కార్యాల్లో సమీపిస్తారు. మీరు కొంచెం తొందరపాటూ పట్టుదలా తగ్గించుకోవడి. మీ ప్రతికక్షులరంగా బయటపడతుంది. ఉద్యోగవాకర్లల్లో మార్పులకు కూడా కొంత ఆగడం మేలు. రెండు మూడు వారాల్లో అనుకూల సూచనలు అగపడుతవి. అప్పుడు ప్రయత్నం చేయండి. ప్రయాణానికి పరిష్కారాలకూ వారాంతం (16-17) మంచిది. 11 శుభవార్త.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం మీరు కొంత జాగ్రత్తగా యుండవలసినకాలం. అష్టమంలో గ్రహబలం తెలియకుండా మెల్లగా కొన్ని యిబ్బందుల్లోకి లాగుతుంది. మీకష్టనష్టాలూ - నిష్ఠూరాలూ మీవి. ఇతరుల డబ్బునుకొనీ-బాధ్యతకలవ్యవహారాలనుకొని పైన పెట్టుకొనవద్దు. వీలయినంతవరకు ప్రశాంతంగా కాలంవెళ్లబుచ్చండి. ఉద్యోగ నౌకరీలు వదులుకొనతలంపులు కూడా కలుగుతవి. మీ ఆలోచనకు దేనికీ ప్రాముఖ్యం యివ్వకండి. మేలు కలుగుతుంది. సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు అనుకూలంగాలేదు. వ్యవహారరంగంలో యితరుల వ్యవహారాల్లో ప్రవేశించడంవల్ల మీ ఖ్యాతికి ఎంతైనా దెబ్బతగులుతుంది. తండ్రీ, దాయాదులూ వీరివల్ల మనస్సునకు శ్రమకలుగుతుంది. శుభకార్యాలకు అకస్మాత్తు ఆటంకాలు కలిగేసూచన లున్నవి. కొని ఆప్తుల సహాయం మీకు యుండడంవల్ల అన్నియిబ్బందులూ గడ్డకొనకలుగుతారు. కుటుంబంలో ఖర్చులు గతివారంలోకన్నా హెచ్చుగుతవి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో యితరులు మీకుటుంబ వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొనడంవల్ల మీలో శాంతి తగ్గుతుంది. పొరపాట్లలో ఎలా కలిగినే మేలో మీకు తెలుసు. కొని పట్టుదలకొరకు యితరులను సాధించవలసిన సమయంలో మిమ్ము మీరు మరుస్తారు. అలాంటిదే యొక సందర్భం ఈవారంలో జరుగుతుంది. అందుమూలకంగా మీరే ఆధారంగా నమ్ముకొనిన ఆప్తుడు చిక్కులో పడిపోవడం మీరు వెనక చింతించడం జరుగుతుంది. వారాంతంలో పరిష్కారాలూ ప్రయాణం లాభకరం.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ లగ్నాధిపతి మిత్రులనూ శత్రువులనూ కలవడం దాటిపోవడం జరుగుతుంది. మనస్సు చెదరకుండా మీ అంతరంగిక ఆలోచనలను యితరులకు పట్టివ్వకుండా వారంతో ప్రశాంతంగా అన్ని వ్యవహారాలనూ చూసుకొనడం అవసరం. వ్యాపార వృత్తుల్లో సామాన్యమైన మార్పులు ప్రయత్నపూర్వకం జరుగుతవి. ఆర్థికంగా చిక్కులు వచ్చుతూయున్న మార్గాలు కనబడుతవి. కొని ఇదివరకటివంటి మంత్రి అంత సులువుగా యుండదు. శరీర సౌఖ్యం కూడా అంతగా యుండదు. 12 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో శుభకార్యసంబంధం అంత మంచిదికాదు. కొన్ని మాసాలుగా కొంత తృప్తికరంగా వ్యవహారాలు జరుగుతూయున్నవి. వానికి భంగం కలుగుతుంది. ఆరోగ్యం గత వారంలోకన్నా కొంత తగ్గుతుంది. 16 ప్రయాణం శుభవార్త.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదం)

ఈ వారంలో మూడవయింటిలో గ్రహబలం మీలో చురుకునుకలిగించి వ్యాపార వృత్తుల్లో లాభకరమైన మార్పులను సూచిస్తుంది. ధైర్యంతో వ్యాపార సందర్భంలో క్రొత్తమార్పులు అవలంబించ కలుగుతారు. ఆరీత్యా కొంతశ్రమా- అసౌఖ్యం కలుగకపోదు. కొని మున్ముందు ఎక్కువ మేలు పొందకలుగుతారు. గత వారంలోకన్నా ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 14, 15 పరిష్కారాలకూ- నూతన యత్నానికి 16, 17 ప్రయాణానికీ అనుకూలం. 16 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణ ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో మీరు చక్కగా ఆలోచించుకొని పరిష్కరించుకొనవలసిన పరిస్థితులు కొన్ని కలుగుతవి. కుటుంబ పరిస్థితుల్లో తలనొప్పి కలుగుతుంది. ఆర్థికంగా కూడా మీకు తెలియకుండా ఏవిగాజరగడం లేదు. కొని మీరు తొణకని నిండుకుండవడం వల్ల ప్రశాంతంగా జరిగిపోవడం కలుగుతున్నది. కుటుంబంలోనివారి నిజమైన రంగం ఈ వారంలో బయటపడుతుంది. జాగ్రత్తగా చూచుకొనండి. ఇందువల్ల మీకే మేలు కలుగుతుంది. ప్రయాణం పరిష్కారాలూ పైవారంలో.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

మీరు ప్రస్తుతం చాలా క్లిష్టపరిస్థితుల్లోనే యుండియుంటారు. గ్రహస్థితి ఏలాంటి మార్పులను కలిపిస్తుందో మీకే లోకానికి యొక ఉదాహరణ. మీకు దైవం యొకటే శరణ్యం. అలలు అలలుగా తేరే ఆలోచనలు మీ బలాన్ని అనుక్షణమూ తగ్గించుచున్నవని మరువవద్దు. మీ ఆలోచనలను మీరు వదల కలిగినవాడే మీ అదృష్టం మరలుతుందని నమ్మండి. ప్రశాంతంతో, సౌభాగ్యానంతో కాలంగడపడంవల్ల మేలుకలుగుతుంది. పరిష్కారాలూ ప్రయాణం పైవారంలో.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో మీ రాశ్యాధిపతి మీకు వ్యయంలో కర్మాధిపతిని సమీపిస్తాడు. క్రొత్తగా వ్యాపారసంబంధం ఎంతో లాభకారిగా అగపడుతుంది. కొని త్రుటుకు అవకాశం యివ్వవద్దు. ఉమ్మడి వ్యవహారవ్యాపారాల్లో ప్రవేశం కలిగించుకొనకండి. క్రొత్త స్థైర్యంవస్తుంది. దీనికి ప్రాధాన్యం యివ్వవద్దు. ఈ సందర్భంలో కొంత అసౌఖ్యం కలుగకపోదు. కొని దీనివల్ల విశేషమైన ప్రయోజనాన్ని పొందగలుగుతారు. ఆరోగ్యం గత వారంలోకన్నా కొంత తగ్గుతుంది. 16 ప్రయాణం శుభవార్త.

చెట్ల ఆకులమీదా, నీటి ఉపరి భాగాలా, ఎన్నెల తళుకు తళుక్ మంటోంది. ఆ ఎన్నెల వొడిలో—కవులే గాక—ప్రతివారూ ఘనుస్వాలలూగాలని చూస్తారు. అందులో నూ శీతకాలపు ఎన్నెల రాత్రుల్లో, నిశ్శబ్దగంభీరత ముద్రితమై వుండే అకాలంలో, పల్లెసీమలోని, కరణంగారి అరుగూ, కచేరీ సావిడీ, చెరువుకట్టా, పెద్ద రైతు యింటి ముంగిలీ, అమ్మవారిచెట్టుకిందా, బజార్లు కూడలిస్థలమూ వాదనల్లోనూ, ప్రతివాదనల్లోనూ, కళకళలాడుతూ ఎన్నెలకి వంతిపాడుతూంటాయి.

ఆరోజున చెరువుకట్టమీద నలుగురూ చేరేరు. మంచికీ, చలికీ తట్టుకొనేందుకు కొందరికి తెలుసుద్దులూ, కొందరికి ముసుగులూ వున్నాయి.

అంతకు కొంచెం ముందు వారు రకరకాల సమస్యల్ని చర్చించేశేరు. చివరికది—దళారీవ్యాపారి మాట్లాడ్డాగా...అనేక వంకరలు తిరిగి, లైబ్రరీమీదికి పోయింది.

"కూచుంటే లెగవలేని వూళ్లల్లో పలక్షణంగా లైబ్రరీలు పనిచేస్తాంటే, మనూరికి యిదేం కర్మమంటోయ్?" అని శోభనాద్రి అన్నాడు.

శోభనాద్రి నోరుగలాడు; కొంచెం బోళా మనిషి గూడాను. వున్న సంగతి వున్నట్టు—కుండ బద్దలుకొట్టినట్లు—చెప్పగల నాపాసి. అందువల్ల అతనికి అందరూ మిత్రులే; అందరూ శత్రువులే!

అతనామా